ప్రజాశక్తి

బుధవారం 23 అక్టోబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నివేదిక ఇచ్చేదెప్పుడు..

చర్యలు తీసుకునేదెప్పుడు..!

ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు (ఫైల్ ఫొటో)

- అసెన్షియా ఫార్మా ప్రమాద విచారణలో జాప్యం
- యజమానులను కాపాడే యత్నం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఇజెడ్)లోని అసెన్షియా ఫార్మా కంపెనీలో ఈ ఏడాది ఆగస్టు 21న జరిగిన ప్రమాదంపై పూర్తిస్థాయి నివేదిక ఈనాటికీ రాలేదు. ఫార్మా కంపెనీ ప్రమాదంపై ఉన్నత స్థాయి కమిటీని నియమించి, ఆ కమిటీ నివేదిక ఆధారంగా యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించడానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియాకు నాడు వివరించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, లోపాలపై క్షుణ్ణంగా పరిశీలించడానికి విచారణ జరిపిస్తామన్నారు. పరిశ్రమలతో పాటు కార్మికుల ప్రాణాలు కూడా ముఖ్యమని అన్నారు. వాస్తవానికి ఉన్నత స్థాయి కమిటీని నియమించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసింది. అసెన్షియా ప్రమాదంలో 17 మంది చనిపోయి, 38 మంది గాయపడిన ఘటనపై విచారణ సకాలంలో జరగలేదు. ప్రమాదం జరిగిన కొన్ని రోజుల తరువాత విశ్రాంత ఐఎఎస్ అధికారి వసుధా మిశ్రా నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం నియమించింది. సెప్టెంబరు 26న అసెన్షియా కంపెనీ ప్రమాద పరిశీలనకు కమిటీ సభ్యులతో కలిసి మిశ్రా వచ్చారు. కొన్ని ఫార్మా కంపెనీలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో కార్మిక సంఘాల ప్రతినిధులు, పర్యావరణవేత్తలతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఈ తరహా ప్రయత్నం కమిటీ ఇంతవరకు ప్రారంభించలేదు.

కంపెనీ ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగ అభిప్రాయాలతో కమిటీ సరిపెట్టుకోకుండా వాస్తవ పరిస్థితులను తెలుసుకొనేందుకు బహిరంగ విచారణ చేపట్టినప్పుడే కమిటీ విచారణపై కార్మికులకు విశ్వాసం ఉంటుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. సేఫ్టీ మెజర్స్‌పై అంతర్గత ఆడిట్ నిర్వహించి, ముందస్తు చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు సూచనను యాజమానులు నేటికీ పట్టించుకోవడం లేదు. అసెన్షియా ప్రమాదంతో కార్మికులు భయాందోళనతో పనిచేస్తున్నారు. భద్రత, రక్షణ పరికరాలు ఇప్పటికీ అనేక కంపెనీల్లో ఇవ్వలేదు. అసెన్షియా ప్రమాద ఘటనపై కాలపరిమితిలోపు విచారణ పూర్తిచేసి నివేదికను బహిర్గతపర్చినప్పుడే కమిటీకి విలువ వుంటుంది. ఈ ఏడాది ఆగస్టు 28న పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పరిశ్రమల ప్రతినిధులతో అనకాపల్లిలో నిర్వహించిన సమావేశం సిఎస్ఆర్ నిధుల సేకరణకు ఉపయోగపడినట్లుంది తప్ప కార్మికుల భద్రత, రక్షణ చర్యల్లో మెరుగుదలకు తోడ్పడలేదు.

'ఉక్కు' ఉద్యోగుల కుదింపు కుట్రలను ఆపాలి

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విఆర్ఎస్ సర్వే పేరుతో విశాఖ ఉక్కు కార్మికులు, అధికారుల తగ్గింపు కుట్రలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఒక ప్రకటనలో మంగళవారం డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ హెచ్ఆర్ డిపార్టుమెంట్ పాలసీలు, నిబంధనల విభాగం డిజిఎం ద్వారా మంగళవారం 10/24 సర్క్యులర్‌ను విడుదల చేయించిందని, స్టీల్‌ప్లాంట్ ఆఫీసర్లు, పర్మినెంట్ కార్మికులు ఎంప్లాయి పోర్టల్ సపోర్ట్ సిస్టం (ఇపిఎస్-ఎస్)లో విఆర్ఎస్ కోసం తమ సన్నద్ధతను ఈ నెల 29లోపు తెలియజేయాలని దానిలో పేర్కొన్నారని జగ్గునాయుడు తెలిపారు. ప్లాంట్‌లో కనీసం 15 సంవత్సరాల సర్వీసు, 45 సంవత్సరాల వయసు నిబంధనను ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారన్నారు. ఉన్న ఉద్యోగులను కుదించే కుట్ర తప్ప ఇది మరొకటి కాదని మండిపడ్డారు. ఒకవైపు స్టీల్‌ప్లాంట్‌ను అభివృద్ధి బాట పట్టిస్తామని, నవంబర్ నుంచి రెండో బ్లాస్ట్ ఫర్నేస్‌ను నడిపించే పనులు ప్రారంభిస్తామని ప్రకటనలు చేస్తూ.. ఇంకోవైపు ప్లాంట్‌ను నడపడానికి కావలసిన ఆఫీసర్లను, పర్మినెంట్ కార్మికులను తగ్గించడానికి పూనుకోవడం ప్లాంట్‌ను కష్టాల్లోకి నెట్టడమే అవుతుందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ లాభాల బాట పట్టాలంటే పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాల్సి ఉందన్నారు. దీనికి కనీసం 19 వేల మంది ఆఫీసర్లు, పర్మినెంట్ కార్మికులు అవసరంకాగా నేడు 12,700 మంది మాత్రమే ఉన్నారన్నారు. వీరిని కూడా విఆర్ఎస్ పేరుతో తగ్గించడం అంటే ప్లాంటును పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో నడవనివ్వకుండా చేసి నష్టాల్లోకి నెట్టడమే అవుతుందన్నారు. ఉద్యోగుల తగ్గింపు ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కాలం పూర్తయిన కాంట్రాక్టులను రెన్యువల్ చేయకుండా సుమారు 900 మంది కాంటాక్ట్ కార్మికులను స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం నేడు గేటు బయట పెట్టిందన్నారు. ఆ కాంట్రాక్టు కార్మికులను తక్షణమే రెన్యువల్ చేసి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు విషయమై రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం చెబుతున్న దానికీ, ఆచరణలో కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న దానికీ పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు తక్షణమే ఉద్యోగుల తగ్గింపు ప్రక్రియను నిలిపివేయుటకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయడం, సొంత గనులు కేటాయించడం, స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్లు కేంద్రంతో ప్రకటన చేయించడం, సంస్థను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిపించేందుకు చర్యలు చేపట్టడం, నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించడం, ఆఫీసర్లు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో మిగతా 2లో..

'విశాఖ డిస్టిలరీ'లో సిఐడి తనిఖీలు

▶ వార్త 5లో..

అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

▶ వార్త 5లో..

జనావాసాల నడుమ మద్యం షాపు వద్దు

▶ వార్త 2లో..

రాష్ట్రపతి నుంచి అవార్డు స్వీకరిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

జల వనరుల నిర్వహణలో..

విశాఖకు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జల వనరుల నిర్వహణ, సంరక్షణలో 2023 ఏడాదికిగాను ఉత్తమ జిల్లా కేటగిరీలో సౌత్ జోన్ విజేతగా ఆంధ్రప్రదేశ్ నుంచి విశాఖపట్నం జిల్లా ఎంపికైంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ 'నది అభివృద్ధి - గంగా పునరుజ్జీవనం, నీటి వనరుల సంరక్షణ, నిర్వహణ' రంగంలోని వివిధ విభాగాలకు ఐదో జాతీయ నీటి అవార్డులు - 2023 విజేతలను ప్రకటించగా అందులో విశాఖకు చోటు దక్కింది. ఈ సందర్భంగా కేంద్ర మిగతా 2లో..

తుపాను హెచ్చరికలతో 67 రైళ్లు రద్దు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈస్ట్ కోస్ట్ రైల్వేలో ఈ నెల 23న 18, 24న 37, 25న 11 రైళ్లను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 23న 22503 కన్యాకుమారి - దిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్, 12514 సిల్చార్ - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, 17016 సికింద్రాబాద్ - భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్, 12840 ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - హౌరా మెయిల్ ఎక్స్‌ప్రెస్, 12868 పుదుచ్చేరి - హౌరా ఎక్స్‌ప్రెస్, 22826 ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 12897 పుదుచ్చేరి - భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, 18464 కెఎస్ఆర్ బెంగళూరు - భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, 11019 సిఎస్‌టి ముంబయి - భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్, 12509 ఎస్ఎంవి బెంగళూరు - గౌహతి ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్ - హౌరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 12704 సికింద్రాబాద్ - హౌరా ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, 22888 ఎస్ఎంవిటి బెంగళూరు - హౌరా హంసఫార్ ఎక్స్‌ప్రెస్, 12864 ఎస్ఎంవిటి బెంగుళూరు - హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 09059 సూరత్ - బ్రహ్మపూర్ ఎక్స్‌ప్రెస్, 12552 కామాఖ్య - ఎస్ఎంవి బెంగళూరు ఎసి ఎక్స్‌ప్రెస్, 22504 దిబ్రూగర్ - కన్యాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్, 22973 గాంధీధామ్ - పూరీ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు.

అదేవిధంగా అక్టోబర్ 24న 03429 సికింద్రాబాద్ - మాల్దా టౌన్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, 06087 తిరునెల్వేలి - షాలిమార్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, 12703 హౌరా - సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, 22603 ఖరగ్‌పూర్ - విల్లుపురం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 22851 సంత్రాగచ్చి - మంగళూరు సెంట్రల్ వివేక్ ఎక్స్‌ప్రెస్, 12841 షాలిమార్ - ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్, 12663 హౌరా - తిరుచ్చిరాపల్లి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12863 హౌరా - ఎస్ఎంవిటి బెంగళూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 18047 షాలిమార్ - వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్, 12839 హౌరా - ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ మెయిల్, 22644 పాట్నా - ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్, 06090 సంత్రాగచ్చి - ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్, 18117 రూర్కెలా - గుణుపూర్ రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్, 08421 కటక్ - గుణుపూర్ మెము, 08521 గుణుపూర్ - విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 07471 పలాస - విశాఖపట్నం మెము, మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

తుపాను హెచ్చరికలతో 67 రైళ్లు రద్దు

20837 భువనేశ్వర్–జునాగర్ ఎక్స్‌ప్రెస్, 18447 భువనేశ్వర్ – జగదల్‌పూర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్, 18417 పూరీ – గుణుపూర్ ఎక్స్‌ప్రెస్, 20842 విశాఖపట్నం – భువనేశ్వర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్, 22874 విశాఖపట్నం – దిఘా ఎక్స్‌ప్రెస్, 18118 గుణుపూర్ – రూర్కెలా రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్, 22820 విశాఖపట్నం – భువనేశ్వర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, 08532 విశాఖపట్నం – బ్రహ్మపూర్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, 12842 ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ – షాలిమార్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్, 22808 ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ – సంత్రాగచ్చి ఎసి ఎక్స్‌ప్రెస్, 15227 ఎస్ఎంవిటి బెంగళూరు – ముజఫర్‌పూర్ ఎక్స్‌ప్రెస్, 20838 జునాగర్ రోడ్ – భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, 18448 జగదల్‌పూర్ –భువనేశ్వర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్, 06095 తాంబరం – సంత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్, 12246 ఎస్ఎంవి బెంగళూరు – హౌరా దురంతో ఎక్స్‌ప్రెస్, 18418 గన్‌పూర్ – పూరి ఎక్స్‌ప్రెస్, 17479 పూరి – తిరుపతి ఎక్స్‌ప్రెస్, 08522 విశాఖపట్నం – గుణుపూర్ ప్యాసింజర్ స్పెషల్, 07470 విశాఖపట్నం – పలాస మెము, 18526 విశాఖపట్నం – బ్రహ్మపూర్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు.

అక్టోబర్ 25న 09060 బ్రహ్మపూర్ – సూరత్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, 22873 దీఘా – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 22819 భువనేశ్వర్ – విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, 08531 బ్రహ్మపూర్ – విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 08521 గుణుపూర్ – విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 18525 బ్రహ్మపూర్ – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 08422 గుణుపూర్ – కటక్ ఎక్స్‌ప్రెస్, 20807 విశాఖపట్నం – అమృత్‌సర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్, 18418 గన్‌పూర్ – పూరి ఎక్స్‌ప్రెస్, 08522 విశాఖపట్నం – గుణుపూర్ ప్యాసింజర్ స్పెషల్, 18417 పూరి – గుణుపూర్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు.

'ఉక్కు' ఉద్యోగుల కుదింపు కుట్రలను ఆపాలి

జీతాలు చెల్లింపునకు చర్యలు చేపట్టడం అత్యంత అవశ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను స్టీల్‌ప్లాంట్ ఆఫీసర్లు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు.

జల వనరుల నిర్వహణలో.. విశాఖకు జాతీయ అవార్డు

జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్.పాటిల్, సహాయ మంత్రులు వి.సోమన్న, రాజ్ భూషన్ చౌదరి, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు విశాఖ జిల్లా కలెక్టర్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

టిడిఆర్ బిల్డర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : తణుకు మున్సిపల్ కమిషనర్ ద్వారా 2021–22లో రోడ్ల విస్తరణలో స్థలాలు కోల్పోయిన కొంతమంది భూ యజమానులకు జారీ చేసిన టిడిఆర్, ప్రభుత్వం ద్వారా ఏర్పడిన సమస్యల మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా బిల్డర్లు చేపట్టిన 1800 ప్రాజెక్టులు ఆగిపోయాయని, దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని ఎపి టిడిఆర్ బిల్డర్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున తణుకు టిడిఆర్‌లను అప్పటి అధికారులు తణుకు మున్సిపల్ కమిషనర్ ద్వారా 2021–22లో కొంతమంది భూ యజమానులకు జారీ చేశారని, ఏదైనా జారీకి అనుసరించే ప్రామాణిక సాధారణ విధానం ప్రకారం అవి జారీ చేయబడ్డాయని తెలిపారు.

బిల్డర్లు పైన పేర్కొన్న బాండ్లను ప్రభుత్వ పోర్టల్ నుంచి అధికారికంగా కొనుగోలు చేశారన్నారు. వాటిని తమ ప్రాజెక్టులలో వినియోగం కోసం లింక్ చేశామన్నారు. అయితే టిడిఆర్ బాండ్ల జారీలో ఉల్లంఘనలు, మోసం జరిగినట్లు పేర్కొంటూ గత ప్రభుత్వం బాండ్లను 2022 ఫిబ్రవరిలో బ్లాక్ చేసిందన్నారు. ఈ బాండ్ల జారీలో తణుకు మున్సిపల్ కమిషనర్ అవకతవకలకు పాల్పడ్డారని, ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రభుత్వం విచారణలో పేర్కొందన్నారు. టిడిఆర్ బాండ్ల యజమానులు కూడా తమ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదన్నారు. దీంతో తాము హైకోర్టును ఆశ్రయించామన్నారు. దీంతో పాటు బిల్డర్లకు న్యాయం చేయాలని గత ప్రభుత్వంపై కేసులు పెట్టామన్నారు. తదనంతర పరిణామాలను ఆయన వివరించారు. సమావేశంలో బిల్డర్ల సంఘం ప్రతినిధులు ఎ.సాయిఆనంద్, ఎన్.శ్రీధర్, జిబి.అనిల్ కుమార్, మణి, పృధ్వీ పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఆర్ఎం అప్పలనాయుడుకు అభినందనలు

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆర్‌టిసి ఆర్ఎం బి.అప్పలనాయుడుకు జై భీమ్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇ.కోటేశ్వరరావు, కార్యదర్శి యల్లపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

25న ది గాడ్ ఫాదర్ సినిమా ప్రదర్శన

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : వైజాగ్ ఫిల్మ్ సొసైటీ వారాంతపు ఉచిత సినిమా – ఉత్తమ ప్రపంచ సినిమా ప్రదర్శనలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటలకు విశాఖ పౌర గ్రంథాలయం హాల్‌లో ది గాడ్ ఫాదర్ ఇంగ్లీష్ చిత్ర ప్రదర్శన ఉంటుందని ఫిలిం సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ది.గాడ్ ఫాదర్ చిత్రం 1972లో ఆస్కార్ అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మంచి సినిమాలను అందరూ ప్రోత్సహించాలన్నారు.

జనావాసాల నడుమ మద్యం షాపు వద్దు

ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : చావుల మదుం భూపేష్ నగర్ వద్ద మద్యం షాపు తెరవడాన్ని నిరసిస్తూ చేపట్టిన ఆందోళన కార్యక్రమం నాలుగో రోజైన మంగళవారమూ కొనసాగింది. మద్యం షాపు ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలో మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి మాట్లాడుతూ ఇప్పటికే మహిళలకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే ఎక్కువ మద్యం షాపులు, బార్లు ఉన్నాయన్నారు. ఇప్పుడు మరొక మద్యం షాపు ఏర్పాటు చేయడంలోగల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుగా పరిగణించి షాపులకు ఇష్టానుసారం అనుమతులు ఇచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టడం అన్యాయమన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు బి.పద్మ మాట్లాడుతూ నగరంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు నానాటికీ పెరుగుతున్నాయన్నారు. స్థానిక నాయకులు బి.హుస్సేన్ మాట్లాడుతూ మూడు మాసాల క్రితం ఈ ప్రాంతంలో ఓ వ్యక్తిపై కొందరు తాగుబోతులు దాడి చేసి జీతం డబ్బులు లాక్కున్నారన్నారు. పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైనప్పటికీ ఇంకా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సుబ్బారావు, కెవిపి.చంద్రమౌళి, ఐద్వా నాయకులు వరలక్ష్మి, పలువురు మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఐద్వా నాయకులు, మహిళలు

తోపుడు బండ్ల తొలగింపుపై ధర్నా

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : కోటక్ స్కూల్ ఎదురుగా రైల్వే గెస్ట్ హౌస్ ఫుట్ పాత్‌పై ఉన్న 23 తోపుడు బండ్లను తొలగించడం అన్యాయమని సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు అన్నారు. తక్షణం తొలగించిన తోపుడు బండ్లను యధావిధిగా కొనసాగించుకోవడానికి అవకాశం ఇవ్వాలని జివిఎంసి అధికారులను డిమాండ్ చేశారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మంగళవారం తోపుడు బండ్లు కార్మికులు చేపట్టిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం ట్విట్టర్‌లో ఎవరో ఒక తెలియని వ్యక్తి ఈ తోపుడు బండ్లపై చేసిన పోస్టుపై రెండు గంటల్లో స్పందించి హుటాహుటిన జివిఎంసి, సచివాలయ అధికారులు, పోలీసులు వచ్చి తోపుడు బండ్లును తొలగించడం సరికాదని అన్నారు. 15 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో తోపుడు బండ్లుపై ఆధారపడి పలువురు బతుకుతున్నారన్నారు. విశాఖ జిల్లా తోపుడు బండ్లు, చిల్లర వర్తక కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఎ.సింహాచలం మాట్లాడుతూ మర్రిపాలెం గ్రీన్ బెల్ట్ సహా పలు ప్రాంతాలను కొంతమంది ఆక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్స్‌లు, కార్ల షోరూమ్‌లు కట్టుకోగా వారిపై చర్యలు తీసుకోకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే తోపుడు బండ్లు కార్మికులను వేధించడం సరికాదన్నారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు అనపర్తి అప్పారావు, కోటక్ స్కూల్ తోపుడు బండ్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎ.అప్పారావు, కె.రాజు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న తోపుడు బండ్ల కార్మికులు

దోమల నివారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గాంబియా దేశానికి చెందిన సోషల్ వర్క్ విద్యార్థిని ఆడమ్ బిసార్ పిలుపునిచ్చారు. గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి.రత్నం ఆధ్వర్యాన మద్దిలపాలెంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం జరిగిన ఓ అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దోమల వల్ల మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోద, మెదడు వాపు వ్యాధులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యా సంస్థ ప్రిన్సిపాల్ సునీత, ఎయు సోషల్ వర్క్ విద్యార్థినులు బి.ఉషారాణి, బి.తేజస్విని, బి.చైతన్య సరస్వతి పాల్గొన్నారు.

పిఎం సూర్య ఘర్‌పై అవగాహన

ప్రజాశక్తి – విశాఖపట్నం : సోలార్ రూఫ్ టాప్ పిఎం సూర్యఘర్‌లో భాగంగా మంగళవారం కూర్మన్నపాలెం ఏరియా ముస్తాఫా జంక్షన్‌లో వినియోగదారులకు అవగాహన కల్పించారు. మూడు రోజులపాటు తలపెట్టిన ఈ ప్రచార క్యాంపెయిన్‌ను ఎస్ఇ శ్యాం బాబు ప్రారంభించారు. వంద మందికిపైగా వచ్చిన వినియోగదారులు పలు ప్రశ్నలు వేయగా వారికి సమాధానాలు చెబుతూ అవగాహన కల్పించారు. పిఎం సూర్యఘర్ మధ్య తరగతి వినియోగదారులకు ఎంతో ఉపయోగపడే పథకమని తెలిపారు. గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఇఇ బికె.నాయుడు, ఎడిఇ రామకృష్ణ, ఎఇ సిహెచ్.రుషికేష్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

27 నుంచి బహు భాషా నృత్యాలపై శిక్షణ

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లాలోని బాల నృత్య కళాకారులను ప్రోత్సహిస్తూ ఈ నెల 27 నుంచి 2 నెలల పాటు బహు భాషా నృత్యాల్లో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డైరెక్టర్ ఆర్.జానకి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విశాఖ జిల్లాకు చెందిన బాలలు ఈ నెల 26లోపు 8522990123 నెంబరులో సంప్రదించి, ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మహారాజశ్రీ నర్సీపట్నం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
C.M.A.4/2023

అప్పెల్లెంట్ :
చిలుకు రమణ
రెస్పాన్డేంట్లు :
కాళ్ళ కిరణ్ వగైరాలు

CPC ఆర్డరు 5 రూలు 20 ప్రకారము 6వ ప్రతివాది/ రెస్పాన్డేంట్‌కు అప్పీలు నోటీసుల ప్రకటన

6వ ప్రతివాది/రేస్పాన్డేంట్:
పిల్ల ఉదయలక్ష్మి W/o P.L.N. మూర్తి
R/O D.NO.16-16, 76, 3వ లైన్,
సాయి రాఘవేంద్ర హెూమ్స్, CKR & KTR ఫంక్షన్ హాల్ దగ్గర, బదంగ్‌పేట,
హైదరాబాద్–500058.

పై నెంబరు పిటిషన్‌లో 6వ రెస్పాన్డేంట్ అయిన మీకు పలు పర్యాయములు కోర్ట్ నుండి మరియు రిజిస్టరు పోస్టు ద్వారానూ పిటిషన్ నోటీసులు పంపినప్పటికీ మీరు అందుకొనియుండలేదు. అందుపై శ్రీ కోర్టు వారు మీకు పిటిషన్ నోటీసులు పత్రికా ప్రకటన ద్వారా పంపమని ఉత్తరువులు జారీ చేయించియున్నారు.

కాగా ఇందుమూలముగా మీకు తలియజేయునది ఏమనగా పై నెంబరు దావాను శ్రీ కోర్టు వారు **తే.20.11.2024కు** వాయిదా వేయించి ఉన్నారు. తే.20.11.2024దిన మీరు స్వయంగా కాని న్యాయవాది ద్వారా గాని హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణ లున్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోనవలెను. లేనియెడల మీకు ఎట్టి ఆక్షేపణలు లేవని ఎంచి మీ పరోక్షములో శ్రీ కోర్టువారు తమ ముందున్న దస్తావేజుల ఆధారముగా తీర్పు చెప్పదరు.

వాయిదా తేది : 20.11.2024

మెట్ట ప్రభాకర్
న్యాయవాది, నర్సీపట్నం
నర్సీపట్నం ఫోన్ నెం. 8179154586/ 7989015974.
తే.22.10.2024

నేటి నుంచి రెవెన్యూ గ్రామసభలు

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ఈనెల 23 నుంచి రెవెన్యూ గ్రామసభలను నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఆనందకుమార్ తెలిపారు. సమగ్ర భూ రీసర్వేలో తప్పిదాలు, ఇతర సమస్యలపై గ్రామసభ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చని రైతులకు సూచించారు.

గ్రామసభల షెడ్యూల్ వివరాలివి. 23న అయినాడ, 26న బుడ్డువలస, 29న బుడ్డివలస అగ్రహారం, 30న జానకిదేవపురం, వచ్చేనెల ఒకటిన నేరెళ్ల వలస, 2న చిన్నాపురం, 5న తునివలస, 6న నరసాపురం, 7న కోరాడ, 8న వెంకటాపురం, 12న రేవిడి, 13న అనంతవరం, 15న తిమ్మాపురం, 16న విజయరాంపురం, 19న. బాంధేవపురం, 20న మద్ది గ్రామాల్లోరెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు.

రక్త నిధి విభాగం ప్రారంభం

రక్త నిధి విభాగాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : గోపాలపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిధి విభాగాన్ని ఎమ్మెల్యే గణబాబు మంగళవారం అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రసూతి విభాగ గదులను సందర్శించి, అందుతున్న వైద్యసేవలపై గర్భిణులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జివిఎంసి జోనల్ కమిషనర్ హేమావతి ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బందితో సమీక్షసమావేశం నిర్వహించి, ఆసుపత్రిలో మౌలిక వసతులు, ఇతర సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చింతల భాస్కరరావు, డిఎంహెచ్ఒ శంకర్ ప్రసాద్. వైద్యులు సుజాత, వీరకుమార్, నివేదిత, పూర్ణిమ, షబ్బం, రేవతి, టిడిపి వార్డు అధ్యక్షుడు నారిపిన్ని సత్తిరాజు, నాయకులు దాడి రమేష్ నాయుడు, కంపర ఆనంద్, అనూష, రాధ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎండిఎం జిల్లా కోఆర్డినేటర్

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని లోడగలవానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మధ్యాహ్న భోజనపథకం జిల్లా కోఆర్డినేటర్ జెఎవిఎస్ శాస్త్రి ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. భోజనాలు ఎలా ఉన్నాయనిఅడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే హెచ్ఎంకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఎంఇఒ కె.గంగరాజు, సిఆర్‌పిలు ఉన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి - ఆరిలోవ :జివిఎంసి 12వ వార్డు, ఆరిలోవ, టిఐసి పాయింట్ వద్ద మంగళవారం దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధనను తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు గాడి సత్యం, ఇన్‌చార్జ్ ఒమ్మి అప్పలరాజు, మగడ రాజారావు, ఆదాడ సన్యాసిరావు, పోలారావు, స్థానిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ముందస్తు పరీక్షలతో రొమ్ము కేన్సర్ నియంత్రణ

- విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు

అవగాహనా శిబిరంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు

ప్రజాశక్తి - అరిలోవ : అవగాహనా లేమి, భయం, సామాజిక అపోహలు, ఆర్థిక పరిస్థితుల వల్ల దేశంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము కేన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని, ముందస్తు పరీక్షలతో వాటిని నియంత్రించవచ్చని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు అన్నారు. రొమ్ము కేన్సర్ అవగాహనా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం విమ్స్‌లో రొమ్ము కేన్సర్ నిర్ధారణ, అవగాహన వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన విమ్స్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, దేశంలో ప్రతి 28 మంది మహిళల్లో ఒకరు రొమ్ము కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు పలు పరిశోధనల్లో వెల్లడైందన్నారు. 12ఏళ్ల కంటే ముందే రజస్వల అయినవారు, పిల్లలు లేని మహిళలు, ఊబకాయులు, మద్యం, పొగాకు అలవాటున్న వారికి రొమ్ముకేన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. 45 ఏళ్లపైబడిన మహిళలంతా రొమ్ము కేన్సర్ నిర్ధారణకు డిజిటల్ మామోగ్రామ్ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విమ్స్ ఆసుపత్రిలో నిర్వహించిన రొమ్ము కేన్సర్‌ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 50 మంది మహిళలు శిబిరానికిరాగా, అంకాలజిస్టులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ భవానీ వారికి రొమ్ము కేన్సర్‌పై అవగాహన కల్పించారు. సందేహాలను నివృత్తి చేశారు.

రొమ్ము కేన్సర్‌పై జిమ్‌సర్ అవగాహన ర్యాలీ

మధురవాడ : రొమ్ము కేన్సర్ అవగాహన వారోత్సవాలు సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న జిమ్‌సర్‌లో మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. జిమ్‌సర్ జనరల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించిన ప్రొ వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ, మహిళలలో రొమ్ము కేన్సర్ పట్ల అవగాహన పెరగాలని, చిన్నపాటి పరీక్షలతో రొమ్ము కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి, చికిత్స పొందవచ్చన్నారు. ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ కార్తీక్‌చంద్ర రొమ్ము కేన్సర్ చికిత్స విధానంలో నూతన పరిజ్ఞానాన్ని వివరించారు జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వసంతకుమార్, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ జె. లక్ష్మణరావు మాట్లాడారు. విద్యార్థులకు రొమ్ము కేన్సర్‌పై క్విజ్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు..

జిమ్‌సర్ ఆధ్వర్యాన రొమ్ము కేన్సర్‌పై అవగాహనా ర్యాలీ

బోటు యజమానులకు ఇంజిన్లు అందజేత

ఇంజన్లు అందజేస్తున్న మత్స్యశాఖ ఎడి విజయ

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలంలోనిపెద నాగమయ్య పాలెం గ్రామానికి చెందిన 20 మంది బోటు యజమానులకు చిప్పాడ దివీస్ ఆర్థికసాయంతో రూ.17.80 లక్షల విలువైన గ్రీన్ ఇంజిన్లను మంగళవారం మత్య శాఖ జాయింట్ డైరెక్టర్ జి విజయ అందజేశారు. ఒక్కో బోటు యజమానికి రూ 89 వేల విలువైన 3000 ఆర్‌పిఎం, 20 హెచ్‌పి సామర్థ్యం కలిగిన గ్రీన్ ఇంజిన్లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి గాడు వెంకట ప్పడు, మాజీ జెడ్‌పిటిసి ఎస్ అప్పారావు, మత్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ కృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు డిఎవిఎస్.రాజు, పార్టీ నాయకులు వై అనిల్‌ప్రసాద్, దివీస్, సిఎస్ఆర్ మేనేజర్ సురేష్‌కుమార్, సంస్థ ప్రతినిధులు ఎ.శ్రీనివాస్, కె.నరసింహ పాల్గొన్నారు

నిత్యావసరాల ధరలను తగ్గించాలి

- సిపిఐ ఆధ్వర్యాన ఇంటింటా కరపత్రాల ప్రచారం

ప్రజాశక్తి -మధురవాడ :దేశంలో నిత్యావసరాలధరల పెరుగుదల తీవ్రమైన సమస్యగా మారిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జివిఎంసి ఏడో వార్డు మల్లయ్యపాలెం, అయోధ్యనగర్, కొత్తపాలెం ప్రాంతాల్లో నిత్యావసరాల ధరాభారంపై సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈసందర్భంగా పైడిరాజు పాల్గొని మాట్లాడుతూ, నిత్యావసరాల ధరలపెరుగుదల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయన్నారు. పెట్రో ఉత్పత్తులను జిఎస్‌టి పరిధిలోకి తెచ్చి వాటి ధరలను, రవాణా ఛార్జీలను తగ్గించడం ద్వారా నిత్యావసరాల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన ఆర్థిక విధానాలతో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. వైసిపి నాయకుడు అల్లాడ లింగేశ్వరరావు సిపిఎం నిరసనకు సంఘీభావం తెలిపారు. ప్రచారంలో సిపిఐ నాయకులు ఎండి బేగం, వి.సత్యనారాయణ, కొల్లి భాస్కరరావు, కానూరి రామారావు, పి.రమణ, కె.చిన్న, ఎన్.త్రినాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి ఆరోవార్డులో రూ.66.45 లక్షలతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ, కొమ్మాది కల్యాణమండపం పూర్తి చేసేందుకు రూ.80లక్షలు అవసరమని, ఆ నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ఈ నెల 25న భీమిలిలో ఉన్నతాధికారులతో సమీక్షిస్తామన్నారు.కార్యక్రమంలో కోరాడ రాజుబాబు, శాఖరి శ్రీనుబాబు దాసరి శ్రీను, సంతోష్ నాయుడు, మొల్లి లక్ష్మణ్, వాండ్రశి అప్పలరాజు, సోమబాబు, గారే గురునాథం, పోతిన అనురాధ, జెడ్‌సి సింహాచలం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -మధురవాడ: పిఎం.పాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పలుపడినట్లు సిఐ జి. బాలకృష్ణ తెలిపారు. వివరాలివి.పిఎం.పాలెం సాంకేతిక కాలేజీ వెనక సూర్యతులసినగర్‌లో నివాసముంటున్న మీసాల ఆనందరావు (32) ప్రతిరోజూ మద్యం తాగి ఇంటికొచ్చేవాడు. భార్య సంతోషి పలు మార్లు మందలించడంతోపాటు, మృతుని తండ్రికి విషయం చెప్పినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో భర్తతో తగువు పడి పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్తాపానికి గురైన ఆనందరావు, ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని మృత్యువాత పడ్డాడు. దీనిపై మృతుని తండ్రి జగన్నాథం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఇద్దరు గంజాయి నిందితుల అరెస్టు

ప్రజాశక్తి -నక్కపల్లి:గంజాయి కేసులో ఇరువురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ కుమారస్వామి తెలిపారు. ఇటీవల 146 కిలోల గంజాయి పట్టుకున్నామని, ఈ కేసులో అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం చీడిపుట్ గ్రామానికి చెందిన ముక్కి చంద్రబాబు, ముంచంగిపుట్టు మండలం దేగలపుట్టు గ్రామానికి చెందిన పాంగి నరేష్‌లను నక్కపల్లి మండలం వేంపాడు జంక్షన్ వద్ద మంగళవారం అందిన సమాచారం మేరకు పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వెల్లడించారు.

మందుబాబులకు జరిమానా

ప్రజాశక్తి -ఆనందపురం : మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడిన 15 మందికిభీమిలి 15వ అదనపు మెట్రోపాలిటీ మెజిస్ట్రేట్ డి.సౌజన్య జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు. 15 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.పదివేల చొప్పున జరిమాన విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

టింబర్ డిపో దగ్ధం

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని పాండ్రంగి పంచాయతీ ఏనుగులపాలెం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో ధూళిపూడి టింబర్ డిపో దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలుచెలరేగి . అగ్ని ప్రమాదం జరిగినట్లు. స్థానికులు తెలిపారు.చిట్టివలస అగ్నిమాపక వాహనం సకాలంలో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసింది. దీంతో పెద్దప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు.

భూవివాదంపై తహశీల్దార్ పరిశీలన

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని బాంధవపురం రెవెన్యూ పరిధిలో మూడు కుటుంబాల మధ్య నాలుగేళ్లుగా నెలకొన్న భూసమస్యపై మంగళవారం తహశీల్దార్ కె.ఆనందరావు. పరిశీలించారు. 41/1 సర్వేనెంబర్‌లో 4.02ఎకరాల భూమిలో నెలకొన్న వివాదంపై రెవెన్యూ, పోలీసుశాఖల ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టి, జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని, తదుపరి కలెక్టర్ ఆదేశాల మేరకు భూమిని హక్కుదారులకు అప్పగిస్తామని తహశీల్దార్ వెల్లడించారు. గ్రామంలో దండు నరసింహ మూర్తిరాజు, ఇందుకూరు శ్రీనివాసరాజు, ఇందుకూరు వెంకట సత్యనారాయణరాజు, ఇందుకూరి నారాయణ మూర్తిరాజు, అడ్డాల రవివర్మ, అడ్డాల రాజువర్మ,వర్గీయులతో అదే గ్రామానికి చెందిన. సాగి కృష్ణమూర్తి రాజు వర్గీయుల మధ్య భూవివాదం కొనసాగుతోంది.

ఎంవివి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ మాజీ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు(జివి)ల అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం పౌరగ్రంథాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, వీరిద్దరిపై వందల కోట్లు మనీలాండరింగ్ ఆరోపణలున్నాయన్నారు. ఎంవివి కన్‌స్ట్రక్షన్ అపార్టుమెంట్లను కొనుగోలు చేసి ఇబ్బందులు పాలవ్వొద్దని ప్రజలకు సూచించారు.

సిఐ మల్లేశ్వరరావుకు అభినందన

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మల్లేశ్వరరావును 13వ వార్డు టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి తురుకపూడి బాలస్వామి, టిడిపి వార్డు వార్డు బూత్ కన్వీనర్ ఒశెట్టి గురుమూర్తి, పైడిరాజు, నెల్లి అప్పారావు, మోహన మంగళవారం కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

చిరస్మరణీయుడు..శంకరన్

శంకరన్ జయంతి సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : అంబేద్కర్ కోణంలో భారత రాజ్యాంగాన్ని అమలు జరిపిన ఆదర్శ ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ నిజమైన అంబేద్కర్‌వాది అని ఎయు సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ఎంవిఆర్ రాజు అన్నారు. మంగళవారం విశాఖ పౌరగ్రంథాలయంలో విదసం ఆధ్వర్యంలో శంకరన్ 90వ జయంతి నిర్వహించారు. శంకరన్ చిత్రపటానికి రిటైర్డు పోస్టుమాస్టర్ జనరల్ ముత్యాల వెంకటేశ్వర్లు, జివిఎంసి అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ కె.రామారావు, గురుకులాల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి రూపవతి, హైకోర్ట్ న్యాయవాది పిచ్చుక శ్రీనివాసరావు, లాయర్ సలీం శంకరన్ పలు దళిత సంఘాల నేతలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వెంటేశ్వర్లు మాట్లాడుతూ, ఎస్‌సి,ఎస్‌టిల అభ్యున్నతికి జిఒ 200 జారీచేసిన నిజాయితీగల కార్యనిర్వాహకుడు శంకరన్ అని కొనియాడారు. విదసం కన్వీనర్ బూసి వెంకటరావు అధ్యక్షతన జరిగిన జయంతి సభలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కల్యాణరావు, పౌర హక్కుల సంఘం నాయకులు టి.శ్రీరామ మూర్తి, మాటూరి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, సుజాత, సుధాకర్, ఫ్రాన్సిస్, కస్తూరి పాల్గొన్నారు. శంకరన్ జీవిత విశేషాలపై గురుకుల విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

బుల్లయ్య కాలేజీ ఎన్‌సిసి విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కాలేజీ కరస్పాండెంట్ మధుకుమార్

ప్రజాశక్తి- సీతమ్మధార: బెంగళూరులో నిర్వహించిన ఆల్ ఇండియా వాయు సైనిక్ క్యాంప్‌లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ ఎయిర్ వింగ్ విద్యార్థులు ఇసిఇ సెకెండియర్ విద్యార్థిని ఎన్.భవ్యహారిణి స్కీట్ షూటింగ్‌లో కాంస్య పతకాన్ని, సిఎస్‌ఇ సెకెండియర్ విద్యార్థి ఎస్.నవీన్ రేడియో కంట్రోల్ ఏరోబేటిక్స్‌లో రజత పతకాన్ని, ఇసిఇ ఫైనలియర్ విద్యార్థి బి.మౌళీప్రియ ఏరోమోడలింగ్ కంట్రోల్ లైన్ ఏరోబేటిక్స్‌లో పాల్గొనగా, బిఎస్‌సి ఫైనలియర్ విద్యార్థిని కె.భాగ్యలక్ష్మి ఆంధ్రా,తెలంగాణ కాంటిజెంట్ కమాండర్‌గా వ్యవహరించింది. ప్రతిభచూపిన ఎన్‌సిసి విద్యార్థులను కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ జిఎస్‌కె చక్రవర్తి, ఫ్లైట్ లెఫ్టినెంట్ డాక్టర్ బిఆర్ఎస్ లక్ష్మణరెడ్డి, మేజర్ టి.బ్రహ్మానందరెడ్డి అభినందించారు.

ఉత్తరాంధ్ర, రాయలసీమ వాసుల ఆకాంక్షలను నెరవేర్చాలి

ప్రజాశక్తి- మాధవధార : ఆర్థిక, సామాజిక, ఇతరత్రా అంశాల్లో వెనుకబడి ఉన్న రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను సిఎం చంద్రబాబు నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ మూల వెంకటరావు కోరారు. రాయలసీమ, ఉత్తరాంధ్రల్లో చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని,వాటిని పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు.ఆయా ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.రాష్ట్రానికి పరిశ్రమలు అవసరమే గానీ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని, తద్వారా వలస నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని వెంకటరావు కోరారు.

మున్సిపల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

యుటిఎఫ్ ఆధ్వర్యాన మోకాళ్లపై ప్లకార్డులతో ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి - ఆరిలోవ : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదనియుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నాగేశ్వర్రావు, టి.ఆర్.అంబేడ్కర్ ఆరోపించారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు మున్సిపల్ ఉపాధ్యాయులకు వర్తించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మోకాళ్ళపై నిల్చొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రమోషన్లు, బదిలీలు రెగ్యులర్‌గా జరగడం లేదని ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్లకు ఇచ్చినట్టే మున్సిపల్ టీచర్లకు అర్బన్ ఎంఇఒ పోస్టులు ఇవ్వాలన్నారు. మున్సిల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీలలో నిరుపయోగంగా పడి ఉన్నాయని, జీతాల ఖాతాల నుంచి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేసేందుకు, ఖాతాలలో ఉన్న సొమ్ము అవసరాలకు వినియోగించుకునేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ సమస్యలపై ఎన్నిమార్లు ప్రాతినిధ్యం చేసినా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. మున్సిపల్ టీచర్ల డిమాండ్లను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఇఒ ఎల్.చంద్రకళకు వినతిపత్రం అందజేసారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా ట్రెజరర్ కె.రాంబాబు, కార్యదర్శులు చుక్క సత్యం, మహ్మద్ రిజ్వాన్, టి.జగన్, భీమిలి అధ్యక్షులు సిహెచ్. వెంకట సంతోష్, పెందుర్తి, చినగదిలి మండల అధ్యక్షులు జి.అప్పలరాము, ఎ.మురళీ పాల్గొన్నారు.

నాటకబంధం పుస్తకావిష్కరణ

'నాటకబంధం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులతో రచయిత

ప్రజాశక్తి- సీతమ్మధార : నాటక రంగం, జర్నలిజం గురించి భావితరాలకు తెలియజేసేలా మరిన్ని పుస్తకాలు రావాలని సిక్కిం మాజీ డిజిపి అత్తిలి సుధాకర్ ఆకాంక్షించారు. మంగళవారం ద్వారకానగర్, పౌర గ్రంథాలయంలో విశాఖ చైతన్య సమితి ఆధ్వర్యంలో భీశెట్టి వెంకట అప్పారావు, మరికొందరు రచయితల వ్యాసాల సంకలనం 'నాటక బంధం' పుస్తకావిష్కరణ జరిగింది. ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో లీడర్ పత్రిక సంపాదకులు వీవీ రమణమూర్తి, మాజీ ఎమ్మెల్యే విజయకుమార్, సిహెచ్ కృష్ణప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ చేపడుతున్న ఉద్యమంలో భాగంగా ప్రధాని మోడీకి ఇంటింటికీ ఒకటి చొప్పున 10 లక్షల పోస్టుకార్డులను రాసి పంపాలని రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి.రమణమూర్తి విజ్ఞప్తి చేయగా, ఆ ప్రతిపాదనకు మాజీ డిజిపి సుధాకర్, అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ వర్మ సంఘీభావం తెలిపారు. పుస్తక రచయిత బివి అప్పారావు మాట్లాడుతూ పుస్తక నేపథ్యాన్ని వివరిస్తూ, అతిరథ మహారథుల మధ్య పుస్తకావిష్కరణ జరగడం ఆనందంగా ఉందన్నారు. తొలి ప్రతిని గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం అధ్యక్షులు దాడి సూర్య అప్పారావుకు అందజేశారు.కార్యక్రమంలో సమితి కోశాధికారి కొణతాల సూర్యనారాయణ, కార్యదర్శి పి రవి, నాటక రంగ ప్రముఖులు మేడా మస్తాన్ రెడ్డి, స్వామి, ఎంఎస్ ప్రకాష్, హరిచంద్ర ప్రసాద్, సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి జూడో పోటీలకు యశ్వంత్ ఎంపిక

రాష్ట్రస్థాయి జూడో పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ప్రజాశక్తి-ఆనందపురం: రాష్ట్రస్థాయి జూడో పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, ఒక స్వర్ణం, మూడు కాంస్య పతకాలను సాధించినట్లు శొంఠ్యాం వెంకట విద్యాపీఠ్ డైరెక్టర్ రొంగలి వెంకటేశ్వరరావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూడో పోటీలలో ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీలో శిక్షణ పొందిన శొంఠ్యాం వెంకట్ విద్యాపీఠ్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో ఎస్. భాగ్యశ్రీ , సమీర్‌ఖాన్ కాంస్య పతకాలు, అండర్ 17 విభాగంలో వేములవలస వెంకటేశ్వర స్కూల్ విద్యార్థులు ఎం.యశ్వంత్ బంగారు పతకం, హాసిని కాంస్య పతకాలు సాధించారన్నారు.. రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన యశ్వంత్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అకాడమీ చీఫ్ కోచ్ లెంక అప్పల రాము, టీం మేనేజర్ గవర ఈశ్వరరావు, వెంకటేశ్వర స్కూల్ డైరెక్టర్ ఆత్మకూరి గణేష్,వెంకట్ విద్యాపీఠ్ డైరెక్టర్ రొంగలి వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. బంగారు పతకం సాధించిన యశ్వంత్ వచ్చే నెల 6 నుంచి 9 వరకు జమ్మూకశ్మీర్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన నేపథ్యంలో అక్కడ బంగారు పతకాన్ని సాధించాలని ఆకాంక్షించి, ఆశీర్వదించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సిర్లపాలెం విద్యార్థులు

విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం

ప్రజాశక్తి -ఆనందపురం : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సిర్లపాలెం జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు ఆర్.శృతిక, ఆర్.హర్షిణి, ఎస్.పవిత్ర ఎంపికయ్యారు. అనకాపల్లి జిల్లా లంకెలపాలెంలో జరిగిన జిల్లాస్థాయి ఖోఖోపోటీల్లో పాల్గొని, అండర్ 14 విభాగంలో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.వచ్చేనెల 8 నుంచి 10 వరకు గుంటూరు జిల్లా కారంపూడిలో రాష్టస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల పీడీ బుత్తల సత్యం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శారద ,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం ,గ్రామ పెద్దలు అభినందించారు.

గాజువాకలో విస్తృత పర్యటన

ఆదర్శ గ్రౌండ్‌లో చర్చిస్తున్న కమిషనర్, ఎంపీ, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-గాజువాక : గాజువాకలో ఎంపీ ఎం.శ్రీభరత్, స్థానిక ఎమ్మెల్యే పల్లా సింహాచలంలతో కలిసి విఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పార్కులు, ఆడిటోరియంలను పరిశీలించారు. ఆదర్శ గ్రౌండ్‌ను పరిశీలించి, దాని అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. సమతానగర్‌లోకళా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. దయాల్‌నగర్ కొండపై భూఆక్రమణలకు అడ్డుకట్ట వేసి, అధునాతన పార్కు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కొండ కబ్జా కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పెదగంట్యాడ తహశీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆరో జోన్ కమిషనర్ డి శేషాద్రి, ఇఇ ఎంఆర్ఎస్ అప్పారావు, గాజువాక టిడిపి ఇన్‌ఛార్జి ప్రసాదుల శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షుడు బలగం బాలు, మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ, 74వ వార్డు అధ్యక్షుడు జాజుల గంగారాజు పాల్గొన్నారు .

ఆర్‌టిసి బస్ సౌకర్యం కల్పించాలని వినతి

ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్లకు వినతిపత్రం ఇస్తున్న పంచకర్ల

ప్రజాశక్తి- పెందుర్తి : నియోజకవర్గంలోని ప్రయాణికుల సౌకర్యార్థం సింహాచలం డిపో నుంచి కాకినాడ, రాజమండ్రి, విజయవాడ, ఇతర దూరప్రాంతాలకు పెందుర్తి, సబ్బవరం, అనకాపల్లి మీదుగా ప్రత్యేక ఆర్‌టిసి బస్ సర్వీసులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు కోరారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావును కలిసి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు.దీనిపై ఆర్‌టిసి చైర్మన్ సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలను పరిశీలస్తామన్నారన్నారు.

ప్రాథమిక విద్యపై అవగాహన

మాట్లాడుతున్న ఎంపిడిఒ జానకి

ప్రజాశక్తి -ఆనందపురం : జాతీయ విద్యావిధానంలో భాగంగా పెద్దలకు ప్రాథమిక విద్యపై మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్) అనే కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ డాక్టర్ వి.జానకి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ, 15ఏళ్లుఅంతకంటే ఎక్కువ వయస్సున్న నిరక్ష్యరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య అనంతరం నిరంతర విద్యను కొనసాగించేలా చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. దీని కోసం 1652 అభ్యాసకులను విఒఎలు ఎంపిక చేస్తారన్నారు. ప్రతి విఒఎ పరిధిలో మూడు గ్రూపులు, గ్రూపులో పది మంది అభ్యాసకులను ఎంపిక చేసి, వారికి శిక్షణనిచ్చేందుకు ప్రతిపదిమందికీ ఒక వాలంటీరును నియమిస్తారన్నారు. మండలస్థాయిలో వయోజన విద్యాశాఖ, ఎంపిడిఒ దీని పర్యవేక్షణ బాధ్యత చేపతారన్నారు. వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సత్యం నాయుడు, ఇఒపిఆర్‌డి సత్యనారాయణ, ఏపిఎం ఆదినారాయణ, ఐసిడిఎస్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

సిఐటియు ఆధ్వర్యాన నిరసనలు

ప్రజాశక్తి-పరవాడ

కార్మిక చట్టాలను ఉల్లంఘించి లే ఆఫ్ ప్రకటించిన అచ్యుతాపురంలోని అభిజిత్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన మంగళవారం పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద పరవాడ-ఎలమంచిలి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అభిజిత్ యాజమాన్యం విధించిన అక్రమ లే ఆఫ్ పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారంగా చెల్లదన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెయ్యి మంది కార్మికులను రోడ్డు పాలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే లే ఆఫ్ ఎత్తివేసి కార్మికులందరినీ యథావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ లే ఆఫ్ ప్రకటించి కార్మికులకు అభద్రత భావం కలిగించిన యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గేదెల అప్పారావు, కన్నూరు నాయుడు, జి. శ్రీను, ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : అభిజిత్ కంపెనీ లే ఆఫ్ ప్రకటించడం కార్మిక చట్టాలకు విరుద్ధమని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ శివాజీ అన్నారు. యలమంచిలిలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఈ నెల 14న చట్టవిరుద్ధంగా కార్మికులకు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా అభిజిత్ యాజమన్యం లే ఆఫ్ ప్రకటించిందని తెలిపారు. ఈ విషయంపై ఎస్ఇజెడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ కంపెనీపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం లే ఆఫ్ ప్రకటించాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, కూర్మారావు, హనుమంతు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో రాస్తారోకో చేస్తున్న సిఐటియు నేతలు, కార్మికులు

యలమంచిలిలో నిరసన తెలుపుతున్న దృశ్యం

'విశాఖ డిస్టిలరీ'లో సిఐడి తనిఖీలు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం సుందరయ్యపేట పంచాయతీ పరిధిలో ఉన్న విశాఖ డిస్టిలరీ కంపెనీలో మంగళవారం సిఐడి. అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ కంపెనీలో ఏయే బ్రాండులు తయారు చేస్తున్నారు, గతంలో తయారు చేసిన బ్రాండ్లు తదితర విషయాలపై అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. అలాగే రికార్డులు పరిశీలించారు. ఈ కంపెనీ నుండి రోజూ ఎంత మద్యం రవాణా జరుగుతుంది అనే అంశం కూడా ఆరా తీశారు. మంగళవారం ఉదయం 9.30 నుండి రాత్రి వరకు సిఐడి అధికారులు తనిఖీలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బయటకు పొక్కకుండా తనిఖీలు చేసినట్లు తెలుస్తోంది.

'మహిళా రక్షణపై మాట్లాడే అర్హత లేదు'

ప్రజాశక్తి-అనకాపల్లి : మాజీ మంత్రి రోజాకు, వైసిపి ఎమ్మెల్సీ వరద కళ్యాణికి మహిళా రక్షణ గురించి మాట్లాడే అర్హత లేదని టిడిపి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ కోట్ని ఉమా అన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దిశ చట్టానికి చట్ట బద్ధత లేదని కేంద్ర ప్రభుత్వం నాడు వైసిపి ప్రతిపాదనను తిరస్కరించిందని, లేని దిశ చట్టం గురించి మాట్లాడి రోజా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 74 మంది పైగా ఆడపిల్లలపై అత్యాచారాలు జరిగాయని అబద్ధపు ప్రచారాలు చేయడం రోజాకే చెల్లిందన్నారు. వైసిపి ఎమ్మెల్సీ వరద కళ్యాణి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని, మహిళల్లో అభద్రతాభావం ఉందని చెప్పడం వింతగా ఉందన్నారు. ఎస్సీ సెల్ నాయకులు కూరాకుల భారతి మాట్లాడుతూ వైసిపి పాలనలో మహిళలపై అతి కిరాతకంగా హత్యలు మానభంగాలు జరిగాయని తెలిపారు. సమావేశంలో తెలుగు మహిళల జిల్లా కార్యదర్శి బీశెట్టి హేమ పాల్గొన్నారు.

తాతయ్యబాబును కలిసిన ఉపాధి హామీ సిబ్బంది

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట : ఎపి హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబును మంగళవారం ఉపాధి హామీ పథకం ఏపీఓ వరహాలుబాబు, టీఏ ఆనందరావు వీఆర్పీ గోవింద, నాగరాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్యబాబును సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి వడ్డాది టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేను కలిసిన గోవిందరావు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌ను అచ్యుతాపురం ఎన్‌టిబిఎల్‌లోని ఆయన స్వగృహంలో మంగళవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ జిల్లా అధికారి ఎన్ గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు.

గ్రామాల్లో 'పల్లె పండగ'

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని గరిశింగి, మారేపల్లి, చిననందిపల్లి, వేచలం, ఎన్‌జి నగరం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం కచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో మంజూరైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే కాలి బొటనవేలికి గాయం కావడంతో వైద్య సిబ్బంది నడి రోడ్డుపై వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి నాయకులు చిటిమరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ, కిలపర్తి భాస్కరరావు, పోతల పాత్రునాయుడు, జనసేన నాయకులు రాయవరెడ్డి కృష్ణ, గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారు

మాట్లాడుతున్న టిడిపి నేత బుద్ధ నాగజగదీశ్వరరావు

గుర్లలో డయేరియాకు వైసిపి ప్రభుత్వమే కారణం : నాగజగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి

గత వైసిపి ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా వ్యాధి ప్రబలడానికి కారణమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాలకు నిధులు ఇవ్వకపోవడంతో మంచినీరు సౌకర్యం లేక, కుళాయిలు పరిశు భ్రంగా లేక, క్లోరినేషన్ బ్లీచింగ్ వంటి పనులు కూడా చేయకపోవడమే గుర్లలో అతిసారా వ్యాధికి కారణమని విరుచుకుపడ్డారు. గుర్ల అతిసారా వ్యాధిపై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వంపై అనాలోచితంగా, ఆధార రహితంగా విమర్శలు చేయడం తగదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకం చెల్లించవలసి ఉన్నప్పటికీ 4600 కోట్లను వైసిపి కాంట్రాక్టర్లకు 20శాతం కమిషన్ తీసుకొని ఎన్నికలకు ముందు చెల్లించారని, వీరి పాపాలకు విద్యార్థులు బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.

యానాద్రి కాలువ సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-యలమంచిలి : యలమంచిలిని పట్టిపీడిస్తున్న యానాద్రి మురుగు కాల్వ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చర్యలు చేపట్టారు. మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, కమిషనర్ ప్రసాదాతో కలిసి అధికార్లతో సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. జలవనరుల శాఖ డిఇఇ సాయి కుమారి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మితో కలిసి మాప్‌లు పరిశీలించారు. ఆక్రమణల గురించి ఆరా తీశారు. స్థానిక కౌన్సిలర్లను కూడా సంప్రదించారు. ఈ కాలువ గుండా ప్రవహించే నీటిని శుద్ధిచేసి పెంజెరువులో కలపడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కాల్వ గురించి తాను సర్పంచ్‌గా ఉన్న సమయం నుంచి చైర్‌పర్సన్ తన అనుభవాలను అధికార్లతో పంచుకున్నారు. త్వరలోనే పనులు చేపట్టే దిశగా ప్రణాళిక తయారు చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికార్లు సుబ్బారావు, ఏఇ రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి జనసేన నేతలు బొద్దపు శ్రీనివాసరావు, గొర్లె నానాజీ, కొఠారు నరేష్, కొఠారు శ్రీను మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కృషి

సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల, రైతు నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు, బాబు జగ్జీవన్ రాం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుని పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. అనకాపల్లి న్యూ కాలని రోటరీ క్లబ్‌లో మంగళవారం ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల అభివృద్ధికి నిధుల కేటాయింపు బాబు జగ్జీవన్ రాం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ఆవశ్యకతపై రైతాంగ ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల ఆగిన పనులు ఈ ప్రభుత్వంలో తప్పకుండా పూర్తి చేసే చేస్తామన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని చెప్పారు. అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ప్రస్తావిస్తూ విశాఖకు రాజధాని అక్కర్లేదు, మాకు ఉన్న రాజధాని స్టీల్ ప్లాంట్ మాత్రమే అని దానిని పరిరక్షించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, రైతు సంఘాల నాయకులు, రైతు సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

ఎంటర్‌టైన్‌మెంట్ లా అధ్యయన కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- సబ్బవరం

దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీలో ఫ్యాషన్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ లాను అధ్యయనం చేసేందుకు (సి-ఫేమ్) ఒక సెంటర్‌ను ప్రారంభించినట్లు ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఫ్యాషన్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ చట్టాలలో పెరుగుతున్న చైతన్యంతో, ఈ రంగాలలో న్యాయపరమైన అభ్యాసాన్ని పరిష్కరించడం చాలా కీలకమని తెలిపారు. అందులో భాగంగా ఇంట్రడక్షన్ టు ఫ్యాషన్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ లా అనే అంశం మీద ఒక రోజు సెమినార్ నిర్వహించడం జరిగిందన్నారు. వ్యక్తిత్వ హక్కులు, ఫ్యాషన్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతి వ్యక్తి వ్యక్తిగత ఎంపిక అనేది అతని హక్కు అని ఆ హక్కును ప్రస్తుత చట్టాల ద్వారా తప్పనిసరిగా రక్షణ లభిస్తుందని చెప్పారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ)లో వ్యక్తిగత ఎంపిక, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు కల్పించబడినదని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఫ్యాషన్ లా, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలలో ప్రముఖ న్యాయవాది నమ్రతాపహ్వా మాట్లాడుతూ ఏదైనా ప్రసిద్ధ సంస్థల యొక్క సృజనాత్మకను ఇతరులు దొంగిలించినట్లయితే, ఒరిజినల్‌గా డిజైన్ చేసిన డిజైనర్ల యొక్క ప్రయోజనాలను ఎలా పరిరక్షణ అనే దానికి ఒకవేళ, నిర్దిష్ట చట్టాలు లేనప్పుడు, ఇప్పటికే ఉన్న వివిధ చట్టాలైన ఐపిఆర్ చట్టాల ఉపయోగించుకుని న్యాయస్థానాలు ఎలా వివాదాలను ఎలా పరిష్కరిస్తాయో వివరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫాకల్టీ కన్వీనర్ డాక్టర్ జోగి నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయవాది నమత్రా పహ్వా

బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని అన్ని ఆర్టీసీ కాంప్లెక్స్‌ల్లో బాలల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలని ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌ను అనకాపల్లి ఆర్‌డిఒ షేక్ ఆయిషాను మంగళవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు కమిషన్ తీసుకుంటున్న చర్యలను వివరించారు. జిల్లా అధికార యంత్రాంగం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ఆర్టీసీ డిపోల మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ జిల్లాలోని స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఇతర శాఖల సమన్వయంతో విరివిగా ప్రచార, ప్రసార సాధనాల ద్వారా బాలల హక్కులపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.అనంతలక్ష్మి, జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి కె.పద్మావతి, జిల్లా బాలల సంరక్షణాధికారి ఎం.రమేష్, ఆర్టీసీ అధికారులు రవిచంద్ర, వి.త్రిమూర్తులు, సిడిపిఒ పి.ప్రభావతి, పిఒఎన్ఐసి కెవిఎల్.మనోహర్, పిఒఐసి పి.లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కార్మిక శాఖాధికారులు చేపడుతున్న చర్యలపై సీతారాం మంగళవారం పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నాయని చెప్పారు. కార్మిక శాఖ జిల్లా ఇన్చార్జి అధికారి కె.వసంత రావు మాట్లాడుతూ జిల్లాలో ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె.బాలకృష్ణ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ టి.సుజాత, ఏఎల్ఒ నరేంద్ర, పిఒఎన్ఐసి మనోహర్, సిడిపిఒ ప్రభావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

సాయిరాంను జ్ఞాపికతో సత్కరిస్తున్న దృశ్యం

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో సాయిరాం పేరు

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంఎస్-ఎస్.సాయిరాం సంగీత సాహిత్యంలో మంచి ప్రతిభను కనబరిచినందుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సొంతం చేసుకున్నారు. శ్రీకళా వేదిక, అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు వారు సంయుక్తంగా పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కన్వెన్షన్ హాల్లో అక్టోబర్ 19, 20 తేదీలలో నిర్వహించిన ప్రపంచ తెలుగు కళా జాతర కార్యక్రమంలో సంగీత సాహిత్యాలలో సాయిరాం మంచి ప్రతిభను కనబర్చారు. తెలుగు సాహితీ కళారంగ చరిత్రలో 24 గంటల 24 నిమిషాలు నిర్విరామంగా నిర్వహించిన రికార్డుగా గుర్తించి అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్, తానా బుక్ ఆఫ్ రికార్డులలో సాయిరాం పేరును నమోదు చేశారు. దీనిని ధ్రువీకరిస్తూ శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళావేదిక కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారథి, అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి చేతులు మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్‌తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిక, డాక్టర్ జయశ్రీ కరిష్మా ఆప్తాల్మిక్ ఆఫీసర్ వి.వెంకట్రావు, పిహెచ్ఎన్ జానకిరామన్, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ కుమార్ సూపర్వైజర్లు పివి.రత్నం, ఎం సతీష్, తదితరులు సాయిరాంకు అభినందనలు తెలియజేశారు.

లా వర్సిటీలో ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీలోని సెంటర్ ఫర్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ సహకారంతో 5వ ఎపిజె అబ్దుల్ కలాం ఐపిఆర్ నేషనల్ క్విజ్ పోటీలను ఆన్‌లైన్‌లో నిర్వహించినట్లు ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు తెలిపారు. ఈ జాతీయ క్విజ్ పోటీల్లో దేశ వ్యాప్తంగా 24 జట్లు పాల్గొన్నాయన్నారు.

ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని ఇరువాడ రెవిన్యూ పరిధిలోని ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు స్థానిక తహశీల్దార్ బి. చిన్నికృష్ణ తెలిపారు. గ్రామ సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మి కనకరాజు ఇరువాడ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 139/1లో ప్రభుత్వ వాగు పోరంబోకు స్థలం ఆక్రమణకు గురైందని, ఆ స్థలాన్ని విచారణ చేసి ఆక్రమణదారులను తొలగించాలని, గ్రామానికి చెందిన సియాద్రి ముత్యాలు కుటుంబీకులు ఆక్రమణ చేసి తమకు డి.పట్టా ఉన్నట్లు అధికారులను మభ్యపెడుతున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తహశీల్దారు స్థానిక ఆర్ఐ వీరయ్యను వివరణ కోరగా ఇరువాడ సర్పంచ్ ఫిర్యాదుపై తమ కార్యాలయ రికార్డులను పరిశీలించగా ఇరువాడ సర్వే నెంబర్ 139/1లో ఎటువంటి డి పట్టాలు ప్రభుత్వం పంపిణీ చేయలేదని స్పష్టం చేశారు. ఈ స్థలం ప్రభుత్వ వాగు పోరంబోకుగా రికార్డుల్లో నమోదైందని తెలిపారు. ఈ స్థలంలో అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని సర్పంచ్ కోరారు.

నేడు పూడిమడకలో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి- అచ్యుతాపురం : మండలంలోని పూడిమడకలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూడిమడక, కడపాలెం, కొండపాలెం, పెద్దూరు, గ్రామాలలో డ్యామేజ్ అయిన క్రాస్ ఆమ్స్, విద్యుత్ కేబుల్ మరమ్మతు పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బిసి హాస్టల్‌లో న్యాయమూర్తి తనిఖీలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి బీసీ బాలుర వసతి గృహాన్ని మంగళవారం చోడవరం సీనియర్ సివిల్ జడ్జి ఈ.రాజేంద్రనాథ్ బాబు సందర్శించి తనిఖీ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు వసతి గృహాల్లో సదుపాయాలు, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి సరఫరా, విద్యార్థుల గదులు పరిశీలించారు.

వరి పొలాలను పరిశీలించిన విత్తన కంపెనీ ప్రతినిధులు

గింజ రాని వరి పంటను పరిశీలిస్తున్న కంపెనీ ప్రతినిధులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

మండల కేంద్రంలోని పలువురు రైతులు వేసిన వరి పంటలో కేలీలు (పొల్ల) గింజలు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో విత్తన కంపెనీకి చెందిన ప్రతినిధులు మంగళవారం రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ ఏడాది జులై నెలాఖరులో బుచ్చయ్యపేట గ్రామానికి చెందిన సుంకర వెంకటరమణ, గాడి అప్పలనాయుడు, గంధం రాము, జక్కపెంటరావు, తాటికొండ దేవుడు, పాతాళ అప్పారావు, పాతాళ గంగరాజు, పాతాళ శ్రీను, పేరవు సత్యవతి, మాటూరు శ్రీను తదితర రైతులు బుచ్చయ్యపేట రైతు భరోసా కేంద్రం ద్వారా ఎంటియు 7029 (స్వర్ణ రకం) వరి విత్తనాలను కొనుగోలు చేసి నాటారు. వరి నాట్లు కాస్త పొట్ట దశకు చేరిన గింజలు గట్టిపడకపోవడంతో మండల వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం విత్తన కంపెనీకి చెందిన పలువురు ప్రతినిధులు బుచ్చయ్యపేటలో పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఒక్క ఎకరాకు 20 నుండి 30 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టామని కనీసం ఒక గింజ కూడా చేతికందే పరిస్థితి లేదని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ పంట పొలాల పరిశీలనా నివేదికను కంపెనీకి అందచేస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో డిపిఎన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కశింకోట : శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగిన 68వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలుర జూడో రాష్ట్ర స్థాయి పోటీలలో కశింకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. 60 కేజీల విభాగంలో కూడా అఖిల్ రజత పతకం, 51కేజీల విభాగంలో బొర్రా రోహిత్ కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వేదుల ప్రభాకరరావు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపించిన ఈ ఇద్దరు విద్యార్థులను పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆచంట రవి, విద్యా కమిటీ ఛైర్మెన్ నక్కా. నాగమణి, ఎన్‌జెవి.ప్రసాద్, బి.ఆనంద్, రామారావు, కె.అప్పారావు, శ్యామల, ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

భూ రీ సర్వే సమస్యలపై అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని అమృతపురం పంచాయితీ శివారు చింతగట్ల అగ్రహారం గ్రామంలో మంగళవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. భూ రీ సర్వే సమస్యలపై రైతులు 69 అర్జీలను తహశీల్దారు బి.చిన్నికృష్ణకు సమర్పించారు. కార్యక్రమంలో రీ సర్వే డిటి గణేష్, మండల సర్వేయర్ అప్పారావు, ఆర్ఎం ఐ వీరయ్య, ఎంపీటీసీ సింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ బైలపూడి గౌరీ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని ఐతంపూడిలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ ఎం.లక్ష్మి రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్దాడ నాయుడు బాబు, ఎంపీటీసీ దేవర అప్పారావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలో మార్టూరు గ్రామంలో గ్రామసభలో తహశీల్దారు జివి.జనార్ధన్ రీ సర్వేలో సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. 23న తిమ్మరాజుపేటలోనూ, 24న కాజీపాలెం, 25న పెదపాడు, 26న కొండకర్ల, 28న జిపి అగ్రహారం, 29న హరిపాలెం, నవంబర్ 2న ఆవ సోమవరం, 5న జిపి అగ్రహారం, 8న ఇరువాడ, 12న అందలాపల్లి, 13న భోగాపురం, 14న ఎర్రవరం, 15న జగ్గంపేటలో 15న గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కోటవురట్ల : భూ సర్వే సమస్యలను పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దారు తిరుమలబాబు బుధవారం ఎండపల్లిలో నిర్వహించిన గ్రామసభలో తెలిపారు. దాదాపు 59 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పావని, డిఓఎస్ బంగారుదేవి, డిటి రమేష్, ఆర్ఐ ఊర్ధవరావు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం టీడీపీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఈ నెల 26 తేదీన ప్రారంభం అయ్యే టీడీపీ సభ్యత్వ నమోదు, త్వరలో జరగనున్న నీటి సంఘం ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి పార్టీ టీడీపీ అన్నారు. ఈ ఏడాది అనకాపల్లి నియోజకవర్గంలో 30వేల సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పని చేయాలని కోరారు. అనంతరం సీఎం సహాయ నిధి నుండి అనకాపల్లి మండలానికి చెందిన బొండా లక్ష్మీకి రూ.10వేలు, జ్యోత్స్నకి రూ.18వేలు మంజూరైన చెక్కులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కాయల మురళి, గొంతిన శ్రీనివాసరావు, బిఎస్ఎంకె జోగినాయుడు, కర్రి బాబి, పోలారపు త్రినాథ్, సబ్బవరపు గణేష్, వేగి గోపి, కర్రి సత్యనారాయణ, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, కొణతాల రత్న కుమారి, ఎంపీటీసీలు నారపిన్ని చంద్ర శేఖర్, తోతాడ విజయ్, కాండ్రేగుల సతీష్ కుమార్, అనాల తాతీలనాయుడు, సూరే సతీష్ కుమార్, ఆకుల నానాజీ, శెట్టి వెంకట రమణ, నూకరాజు, రమణ, ఎంఎస్ఎన్, కర్రి మల్లేశ్వర రావు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలపై నేటి నుండి నిరసనలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అఖిల భారత తపాలా ఉద్యోగులు, అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ కేంద్ర సంఘాల సంయుక్త పిలుపుమేరకు బుధ, గురు, శుక్రవారం మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు సంఘం సర్కిల్ సెక్రటరీ కె శ్రీధర్ బాబు, సిహెచ్ విద్యాసాగర్, వై మర్రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా ఆచరణ సాధ్యం కాని టార్గెట్లు, ఎనిమిదవ వేతన కమిటీ నియామకం, జిడిఎస్ ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా, 7వ వేతన కమిటీలో అమలు కాని అంశాలపై దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. తపాలా ఉద్యోగుల నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, నిరసన ప్రదర్శనలు చేయాలని, విరామ సమయంలో తమ కార్యాలయం ముందు నిరసనలు చేపట్టాలని కోరారు.

రైల్వే స్టేషన్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి చిన్న నాలుగు రోడ్లు జంక్షన్ నుండి స్టేషన్ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పున:ప్రారంభించి పూర్తి చేయాలని సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ప్ల కార్డులతో నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయ ఎఒ బత్తుల సుధాకర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం రోడ్డునిర్మాణ పనులు ప్రారంభించి సుమారు మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకూ పూర్తి చేయకుండా మధ్యలో నిలిపి వేయడంతో ఈ మార్గంలో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ, జివిఎంసి అధికారులు స్పందించి నిలిచిపోయిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినకోట నీలేష్ గుప్తా, పట్నాల క్రిష్ణ మోహన్, బొడ్డు సోమరాజు, పూడా నాగేశ్వరరావు, కొత్తుర్తి రామారావు, వ్యాపారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని..

కారిడార్ నిర్వాసితుల వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చందనాడ గ్రామంలో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసిపి నేత రామకృష్ణ మంగళవారం నిర్వాసితులతో కలిసి నక్కపల్లి రెవెన్యూ కార్యాలయంలో ఆర్డిఓ వివి రమణకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న జిరాయితీ, సాగు, డీ పట్టా భూములకు, చెట్లు, ఇల్లులకు పరిహారం చెల్లించాలని కోరారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం, ప్యాకేజీ చెల్లించిన తర్వాత భూములు స్వాధీనం చేసుకునే తేదీని కటాఫ్‌గా నిర్ణయించి,అప్పటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి రూ.15 లక్షలు, ఇల్లులు కోల్పోతున్న కుటుంబంలో 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి రూ.25 లక్షల ప్యాకేజీ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, సర్పంచ్ భర్త తళ్ల భార్గవ్, రైతు నాయకులు అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి:వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆర్ డిఓ రమణను కోరారు. నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయానికి మంగళవారం ఆర్డిఓ వచ్చారు. ఈ మేరకు వెంకటేష్, అమలాపురం పంచాయతీ సర్పంచ్ పెదపూడి శంకర్రావు, ఉప సర్పంచ్ గంటా నరసింగరావు, నిర్వాసితులతో కలిసి ఆర్డిఓ, తహసిల్దార్ నరసింహామూర్తిలకు నిర్వాసితుల సమస్యలను తెలియజేశారు. అమలాపురం పంచాయతీ మూలపర్ర గ్రామంలో గ్రామకంతం, రాస్తాలో ఉన్న ఇళ్లకు నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు. నిర్వాసితులకు మెరుగైన పునరావాసం కల్పించాలని కోరారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు

మాట్లాడుతున్న తహశీల్దార్

తుపానుపై అప్రమత్తం

ప్రజాశక్తి -నక్కపల్లి:వాతావరణ శాఖ తాజాగా తుపాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ నరసింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం పలు శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మత్స్యకారులను, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపలు వేటకు వెళ్లకుండా చూడాలన్నారు. నక్కపల్లి రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, విఆర్ఓ, వీఆర్ఏలను నియమించడం జరిగిందన్నారు. అవసరమైన వారు ఫోన్ 9989476344 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నక్కపల్లి:గ్రామాల్లో పారిశుధ్యం నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో డి సీతారామరాజు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులచే డ్రైనేజీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయించాలన్నారు. పరిశుభ్రతపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, డ్రైడే పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి బావుల్లో, వాటర్ ట్యాంక్ లలో క్లోరినేషన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఈఓపిఆర్డి శ్రీను పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి -కొత్తకోట:దొండపూడి చెక్‌పోస్ట్ వద్ద కొత్తకోట ఎస్సై ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. వాహనాల రికార్డులు పరిశీలించారు. హెల్మెట్, రికార్డులు లేని ద్విచక్ర వాహనాలకు, యూనిఫామ్ ధరించని ఆటో డ్రైవర్లకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, వాహనదారులు నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామన్నారు.

తనిఖీలు చేపడుతున్న పోలీసులు

విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-గొలుగొండ:వీరగాథ 4.0కు సంబంధించి గొలుగొండ మండలంలోని చోద్యం హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించినట్లు హెచ్ఎం పీ.శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలకు మెడల్స్ అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ చిన్నతనం నుండే దేశం పట్ల, ప్రేమ, అంకితభావం, దేశభక్తి కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూకరాజు, సీహెచ్‌వి రమణ, వరప్రసాద్, వాసు, నాగరాజు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న సర్పంచ్

జగనన్న కాలనీలో మొక్కల నాటివేత

ప్రజాశక్తి -కొత్తకోట:మొక్కలు పెంచే బాధ్యత ప్రతి ఒక్కరు విధిగా తీసుకోవాలని కొత్తకోట సర్పంచ్ లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవ కోరారు. మంగళవారం కొత్తకోట జగనన్న లే అవుట్ లో ఉపాధి హామీ పథకం సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కాలనీలో పచ్చదనం పెంపొందించే ఉద్దేశ్యంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని తెలిపారు.కాలనీ వాసులు మొక్కలు పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ లే అవుట్‌లో పూర్తి స్థాయి రోడ్డు, ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలు త్వరలోనే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఆర్‌పి కోట బాబురావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వరిలో సుడిదోమ నివారణకు చర్యలు చేపట్టాలి

- 'పొలం పిలుస్తోంది'లో వ్యవసాయ అధికారులు

గొలుగొండలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -నక్కపల్లి:వరిలో సుడిదోమ నివారణకు రైతులు తక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ సూచించారు. మండలంలోని వేంపాడు, కాగిత గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పర్యటనలో వరి పొలాలను పరిశీలించారు. వరిలో సుడి దోమను గుర్తించి, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పైమెట్రోజిన్ 50 డబ్ల్యు. ఎస్ మందు - 0.6 గ్రా (లేదా) ఎకరాకు 120 గ్రాములు, డైనోటేఫ్యురాన్ 20 ఎస్‌జి - 0.4 గ్రా/(లేదా) ఎకరాకు 80 గ్రాములు,ట్రైఫ్లుమిజోపైరిమ్ 96 మి.లీ. ఎకరాకి చొప్పున ఈ మందులలో ఒకదానిని దుబ్బు మొదళ్ళ వద్ద బాగా తడిచేలా పిచికారి చేయాలన్నారు. ఎగరానికి కనీసం 150 లీటర్ల నీరు తక్కువ కాకుండా కలుపుకొని పొలమంతా సమానంగా, మొదళ్ళు కూడా తడిచేలా పిచికారి చేయాలన్నారు. పొలంలో నీటిని తీసివేసి, సాయంత్రం సమయంలో పిచికారి చేయడం ఉత్తమం అని, నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయాలని, పొలాన్ని అడపాదడపా ఆరబెట్టాలన్నారు. పొలంలో అక్కడక్కడా దీపపు కాంతి ఎరలను ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఓ సత్యనారాయణ , ఆర్ఎస్‌కె సిబ్బంది గాయత్రి, గ్రామ సర్పంచ్ నూకరత్నం, గ్రామ పెద్దలు ,రైతులు పాల్గొన్నారు.

కొత్తకోట:రావికమతం మండలంలోని గర్నికం, పెదపాచిల గ్రామాలల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రావికమతం మండల వ్యవసాయ అధికారి డి.రూప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సహాయ వ్యవసాయ సంచాలకులు టి.శ్రీదేవి మాట్లాడుతూ, జీవన ఎరువులు క్షైఆర్‌బి, అజోస్పైర్లిల్లంపై రైతులకు వివరించారు. జిల్లా వనరుల మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు పి శ్రీధర్, విఎపి వంశీ ప్రియ పాల్గొన్నారు...

గొలుగొండ: కేడిపేట గ్రామంలో వ్యవసాయాధికారి సుధారాణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వరి పంటలను పరిశీలించారు. అనంతరం వరి పంటకు తెగుళ్లు, చీడపీడలు ఆశిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, దీని వల్ల పెట్టుబడులు తగ్గి ఆరోగ్యకరమైన పంటలను పొందవచ్చని మండల వ్యవసాయధికారి సోమశేఖర్ అన్నారు. మండలంలోని కొరువాడ, గవరపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరువాడ సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి, ఎంపిటిసి చీపురుపల్లి అచ్చిబాబు, తోట భవాని, గవరపాలెం వైస్ సర్పంచ్ శిమ్మ నూకరత్నం, విహెచ్‌ఏ రేవతి, ప్రకృతి వ్యవసాయం కోఆర్డినేటర్ గణేష్ పాల్గొన్నారు.

తగరపువలస : భీమిలి మండలంలోని అమనాం, అన్నవరం గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది'కార్యక్రమం నిర్వహించారు. అమనాంలో ఎంపిపి డివిఎస్ఎస్ఎన్.రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉద్యానవన శాఖాధికారి పి.స్వాతి మాట్లాడుతూ, కొబ్బరి మొక్కకు రూ.40 సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. 15 ఏళ్ల పైబడిన కొబ్బరిచెట్ల సస్యరక్షణకు హెక్టారుకు రూ.17 వేలు నుంచి రూ.53 వేల వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు. ఎఒ బి.శివకోమలి మాట్లాడుతూ, ఈ ఏడాది ఖరీఫ్‌లో ఆన్‌లైన్‌లో పంట నమోదు చేసుకున్న రైతులంతా సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో రసీదులు పొందవచ్చన్నారు. నవంబర్ నెలాఖరు నాటికి రాగి, నువ్వుల విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది మీరా భాయి, భువన ప్రత్యూష పాల్గొన్నారు

ఆనందపురం: మండలంలోని పెద్దిపాలెం, గంభీరం గ్రామాలలో పొలం పిలుస్తోందిలో జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం విధానంలో సాగు అవశ్యకత, పండించే పంటలపై రైతులకు వివరించారు. వరి అనంతరం తక్కువ పెట్టుబడితో రాగి పంట సాగుచేస్తే అధికాదాయం పొందవచ్చన్నారు. హార్టీకల్చర్ అధికారి త్రినాథ్, కూరగాయల పంట సాగు, సస్యరక్షణపై వివరించారు. ఎఒ సంధ్యారత్నప్రభ, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్.కె. అహ్మద్‌గౌస్ పాల్గొన్నారు.

ఇసుకను ఉచితంగా అందించాలి

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్ :గబ్బాడలో స్టాక్ పాయింట్ నుంచి ఇసుకను ప్రజలకు ఉచితంగా అందించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ట్రాన్స్పోర్ట్ ఖర్చులు చెల్లించి నిలవ చేసిన ఇసుకను ఉచితంగా ఇవ్వాల్సింది పోయి కూటమి ప్రభుత్వం డబ్బులు తీసుకొని విక్రయించడం ఏమిటని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ ఖర్చులు భరించిందని మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఖర్చుల పేరుతో వసూళ్లు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తామని చెప్పి ఒక టన్నుకు రూ.1165లకు విక్రయిస్తున్నప్పుడు ఇసుక ఉచితం ఎలా అవుతుందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం ఇసుకను ప్రజలకు ఉచితంగా అందజేయాలని కోరారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న నాగేశ్వరరావు

ఇసుకకు డబ్బుల వసూలు అన్యాయం

-మాజీ ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: గబాడలో గల ఇసుక పాయింట్‌లో ఇసుకకు రూ.6500లు ఎందుకు వసూలు చేస్తున్నారని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రశ్నించారు. మంగళవారం మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. నర్సీపట్నంలో 48వేల టన్నుల దొంగ ఇసుక దొరికిందని, తానే పట్టుకున్నానని, స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాతవరం మీటింగ్‌లో చెప్తారన్నారు. కేసు పెట్టడంతో దొంగ దొరికితే రూ.18కోట్లు ఫైన్ వేశారని స్పీకర్ అంటున్నారన్నారు. అలాంటప్పుడు ఇప్పుడు ట్రాక్టర్ ఇసుకకు 6500 డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఇసుకను ట్రాన్స్ పోర్టుతో సంబంధం లేకుండా ఆ కాంట్రాక్టరే ఇక్కడకు తీసుకువచ్చారన్నారు. మరి ఎందుకు మీరు డబ్బులు వసూలు చేస్తున్నారో చెప్పాలన్నారు. జగన్ ప్రభుత్వంలో అందరికీ పార్టీలకు అతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. కూటమి హామీలు బాగున్నాయనే అత్యాశతో ప్రజలు ఓట్లేసి గెలిపించారని, రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. తనకు నమస్కారం పెట్టాల్సి వస్తుందనే జగన్ అసెంబ్లీకి రాలేదని అయ్యన్న అంటున్నారని జగన్ నమస్కారం చెసేది అయ్యన్నకు కాదని స్పీకర్ కుర్చీకి అని అన్నారు. ఆ కుర్చీలో ఎవరు కూర్చున్న గౌరవించాల్సిన సంస్కారం అందరికి ఉంటుందన్నారు.

సాగు హక్కు పట్టాలివ్వాలని..

గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కవగుంట రెవెన్యూ పరిధిలో జగనన్న రీ సర్వేలో ఆదివాసి గిరిజనులు, ఇతర పేదలు సాగు చేస్తున్న జీడి మామిడి తోటలకు తక్షణమే సాగు హక్కు పట్టాలివ్వాలని, సాగులో ఉన్న భూములను ఆర్ ఓ ఆర్ రికార్డు నుండి తొలగించిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పలువురు గిరిజనులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.గోవిందరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాంగి సూరిబాబు తదితరులు మాట్లాడుతూ, కవగుంట రెవెన్యూ పరిధిలో సుమారు 29 ఆదివాసీ కుటుంబాలు 31 ఎకరాల భూములలో జీడి మామిడి తోటలు వేసుకొని జీవిస్తున్నారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సుమారు 16 ఎకరాల డి పట్టా భూమిని కొత్తగా పట్టాలుగా ఇచ్చారని, వాస్తవానికి రెవెన్యూ రికార్డులలో వారి పేర్లు లేకపోయినా అప్పటి పాలకులు ఆదేశాలతో గిరిజనేతలకు రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేశారని ఆరోపించారు.. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకించి సోషల్ ఆడిట్ ఏర్పాటు చేశారని వారం రోజులు పాటు కలెక్టర్ కార్యాలయం సిబ్బంది వచ్చి గ్రామంలో పతి కుటుంబానికి ప్రతి ఖాతా నెంబర్ ను సర్వే చేసి రిపోర్టును డిఆర్‌డిఏ అధికారులకు పంపించారన్నారు. ఏళ్ళు గడుస్తున్నా సమస్య పరిష్కరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరు పేద ఆదివాసిలంటే జిల్లా అధికారులకు కనీసం జాలి లేదని విషయం అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రబ్బా నాగరాజు, గిరిజన మహిళ రైతు నాయకులు వరహాలమ్మ, తదితరులు పాల్గొన్నారు..

నినాదాలు చేస్తున్న సిపిఎం నేతలు, గిరిజనులు

పిడుగుపాటుకు రైతు మృతి

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో సోమవారం సాయంత్రం ఉరుములు పిడుగులతో కురిసిన వర్షానికి రాట్నాలపాలెం గ్రామానికి చెందిన కాకర కొండబాబు (48) అనే రైతు మృతి చెందాడు. సోమవారం సాయంత్రం యథావిధిగా పొలం పనులకు వెళ్ళగా పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. పొలానికి వెళ్లిన అతడు ఎంతకు తిరిగి రాకపోవడంతో రాత్రి 9 గంటల ప్రాంతంలో పొలంలోకి కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా విగత జీవిగా పడి ఉన్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారి

ఉప ఖజానా భవనం పనుల పరిశీలన

ప్రజాశక్తి కోటవురట్ల: మండల కేంద్రంలో రూ.75 లక్షలతో నిర్మిస్తున్న ఉప ఖజానా భవనాన్ని బుధవారం జిల్లా ఉపకరణా అధికారి వి ఎల్ సుభాషిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్‌తో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సుభాషిని మాట్లాడుతూ, నర్సీపట్నం, కోటవురట్ల మండలాలలో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, నక్కపల్లిలో స్థల వివాదం కారణంగా చేపట్టలేదన్నారు. జిల్లా ఖజానా కార్యాలయంతో పాటు అనకాపల్లి ఈస్ట్ ఖజానా కార్యాలయాలు అద్దె భవనంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ మాట్లాడుతూ జనవరి నెల చివరినాటికి భవనాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరర్ రామారావు పాల్గొన్నారు.

మత్స్యకారులపై పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -నక్కపల్లి: మత్స్యకారుల పుట్టుక, వికాసం, అభివృద్ధి అనే అంశాలపై మండలంలోని పెదతీనార్ల పంచాయతీ శివారు దొండవాక గ్రామానికి చెందిన దళిత మత్స్యకార యువకుడు పిక్కి కోదండరావు పుస్తకాన్ని రచించారు. విశాఖలో ఆంధ్ర యూనివర్సిటీ, తెలుగు విభాగంలో సోమవారం సాయంత్రం పుస్తకావిష్కరణ జరిగింది. ఆర్ట్స్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు, ఆచార్య జ్యూ అప్పారావు పుస్తకాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ కేజీ వేణు సమీక్షించారు.పుస్తక రచయిత కోదండరావును అభినందిస్తూ, సత్కరించారు.

రూ.10 నాణేలపై అవగాహన

రూ.10 నాణేలు అందజేస్తున్న ఇండియన్ బ్యాంకు అధికారులు

నాణేలు అందజేస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రూ.10 నాణేల చెల్లుబాటుపై ఇండియన్ బ్యాంకు జోనల్ కార్యాలయం విశాఖపట్నం వారు మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సీతంపేట శాఖ వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ పుర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.10 నాణేలు చెల్లవు అన్నది పుకారు మాత్రమేనన్నారు. ఎలాంటి లావాదేవీలకైనా పది రూపాయల నాణేలను వాడవచ్చునన్నారు. ప్రజలు అపోహలు వీడాలని కోరారు. కార్యక్రమంలో ప్రజలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని శాఖలలో రూ.10 నాణేల చట్టబద్ధతపై ప్రజలకు మంగళవారం అవగాహనా సదస్సులు నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంవిపి కాలనీ బ్రాంచి సమీపంలోని రైతు బజార్ వద్ద, ఆశీలమెట్ట, డాబా గార్డెన్స్, నరసింహ నగర్ రైతు బజార్ తదితర చోట్ల ఈ అవగాహనా మేళాలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో బ్యాంక్ ఆఫ్ బరోడా రీజినల్ మేనేజర్ పిఎం.ప్రధాన, డిప్యూటీ రీజినల్ మేనేజర్ సతీష్ సాలుంకి, ఆయా శాఖల బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లిబాబు

27న సమావేశాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:నర్సీపట్నంలోని అబీద్ సెంటర్ ఎన్జీవోస్ కమ్యూనిటీ భవనంలో ఈనెల 27న ఆదివారం సాయంత్రం 4గంటలకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఈఎఫ్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయా సంఘాల నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మల్లిబాబు మాట్లాడుతూ, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుసూరి గాటీలు, ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజక వర్గ ఇన్చార్జి గంపల చినరాజు, ఎమ్మార్పీఎస్ నర్సీపట్నం నియోజకవర్గం కన్వీనర్ లోకేష్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన ఆందోళన

ప్రజాశక్తి- పెదబయలు :మండలంలో కోరవంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహంలో మెనూ సక్రమంగా అమలు చేయాలని అల్లూరి జిల్లా ఎస్ ఎఫ్ఐ అధ్యక్షుడు జీవన్ ఆధ్వర్యంలో సోమవారం ఖాళీ కంచాలతో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ, దసరా సెలవుల నుండి తిరిగి పాఠశాల పున ప్రారంభం నుండి డిప్యూటీ వార్డెన్, ప్రధాన ఉపాధ్యాయుడు విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. సమయపాలన పాటించ లేదని తెలిపారు. విద్యార్థులు బడిలో ఆరోగ్యంగా ఉండాలంటే మంచి భోజనం, మౌలిక సదుపాయాలను ఉండాలన్నారు.

కాలువను పరిశీలిస్తున్న మాజీ జెడ్‌పిటిసి

కాలువ నిర్మాణానికి రూ.2 లక్షలు మంజూరు

ప్రజాశక్తి-గొలుగొండ:గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన సాగునీరు వనరులను పూర్తి నిర్లక్ష్యం చేశారని, దీంతో పాతకృష్ణదేవిపేట, ఏఎల్ పురం, సిహెచ్.నాగాపురం, కొంగసింగి రైతుల జీవనా ధారమైన బంగారుపేట కాలువ పూర్తిగా శిథిలావస్థకు చేరిందని మాజీ జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ అన్నారు. ఈ కాలువ సమస్యను స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దీంతో ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

స్పీకర్‌ను కలిసిన పట్టణ సిఐ

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్ :పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన గోవిందరావు మంగళవారం స్పీకర్ అయ్యన్న పాత్రుడును క్యాంప్ కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, నర్సీపట్నం పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గంజాయిపై ఎలాంటి రాజీ లేకుండా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు.

పూలకుండీని ఇస్తున్న సిఐ

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్టిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	: 9490099125	పూర్ణమార్కెట్	: 9490099676
మధురవాడ	: 8008596645	జగదాంబ	: 9490099434
గాజువాక	: 9849392359	జివియంసి	: 9490099483
అనకాపల్లి	: 8008736188	ద్వారకానగర్	: 9490099672
చోడవరం	: 9490099141	కంచరపాలెం	: 9490099135
నర్సీపట్నం	: 9440280411	మాదవధార	: 9490099675
పాడేరు	: 9490099142		